# ఆత్మబలి

రచన :
బి. నరసింహమ్

పద్మా......

ఎన్నడూ వినని ఘోరవార్త నీకు వినిపిస్తున్నందుకు నన్ను క్షమించమని నా హృదయపూర్వక ఆశీర్వచనములు నీకు అర్పిస్తున్నాను.

నీకు తెలిసే వుంటుంది మన వూరు కరణం కూతురు "విలాసిని" గర్భవతి అయిందని. విలాసినికి రెండోనెల పోయి మూడోనెల వచ్చిందనగానే మూర్ఖుడగు తండ్రి మొగుడింటికి అప్పచెప్పేడు.

పాపం విలాసిని భర్త ముండల ముటాకోరు, త్రాగుబోతు. మొదట పాపిష్టి అగు తండ్రి ఇష్టం లేని పెండ్లిచేసేడు. విధిలేక ఆ సౌందర్యతిలక ఆ భర్తను కట్టుకుంది. పెద్దదయిన దగ్గరనుంచి భర్త రెండుసార్లు తీసుకొనివెళ్లేడు. తక్కినకాలమంతా తండ్రి ఇంట వదలిసేడు.

మనవూరు మునసబుకొడుకు "జయరావు" సంగతి నీకు తెలుసునుకదా. వాడి కంటికి స్త్రీ అగుపడితే చాలు. నయాన్నో భయాన్నో లొంగదీసి మానవతి శీలం భంగంచేస్తాడు. విలాసిని సంగతి తెలిసినదగ్గరనుంచి "కరణం" ఇంటికి రోజు వస్తూ పోతుంటేవాడు. పాపం ఆ మానవతి ఈ తుచ్ఛుడి మొగమైనా చూసేదికాదు. ఇష్టం లేకపోయినా అగ్నిసాక్షిగా పెండ్లాడినప్పుడు తప్పుతుందా అని భర్తనే దైవముగా నమ్ముకుని కాలం గడుపుతూంది.

పాపం ఇప్పుడు పురప్రజలు "విలాసిని" గర్భవతి అని పుట్టించేరు. లోకులు అనుకుందికి సహజంగా ఆమెలో ఆ రూపంకూడా కనిపించింది. రోజురోజూ ఆ పాడుకడుపు పెరగడం ప్రారంభించింది. "విలాసిని" మనోవ్యాధి పెట్టుకుని రోజు రోజూ క్షీణిస్తుంటేది. మనిషి బలహీనం అయినా "కడుపు" మాత్రం నిండుగా వుంటేది. నాతో చెప్పుకొని యేడ్చుకొనేది. నాకు మాత్రం యేం తెలుసు. పోనీలే వూరుకో అని వోదార్చేదాన్ని. రెండుమాసాలు గడవగానే ప్రజలు ఆమెను 'కులట' అన్నారు. బంధువులు 'వ్యభిచారిణి' అన్నారు. సంఘం బహిష్కరిస్తాను అని భయపెట్టింది. మొగుడుతో కాపరం చెయ్యని భార్యకు 'కడుపా' అని లోకులు ఆడిపోసేరు.

తుచ్ఛుడు అగు తండ్రి లోకానికి సంఘానికి భయపడి అర్ధరాత్రివేళ భర్తఇంటికి దిగబెట్టి ఇంటికి వచ్చేడు. భర్త 'నీవు రంకుడివి' నా ఇంట్లోనుంచి పో అని మర్నాడు 'కడుపుచూసి గెంటేసేడు.

పాపం అనాథ స్త్రీ ఆస్పత్రికి వెళ్లి కనుక్కొంది. లేడీడాక్టరు 'జబ్బు' అన్నది. జబ్బు బాగుచేసుకోవడం కన్న 'ఆత్మబలి' ఉత్తమం అనుకొంది. ఆ రోజు మధ్యాహ్నం జరిగిన సంగతి నాకు లేఖ వ్రాసి ఆ రాత్రి చనిపోయింది. చూడు ప్రపంచం సంగతి.

నీ—లలిత.


భారతదేశంలో అతిశ్రేష్ఠమైనది




జాబ్ కో ఫౌంటింక్

అతి చవక